అర్బన్‌లో ఓటింగ్ శాతం పెరగాలి

- ఆధార్ లింక్‌తో దొంగ ఓట్లకు చెక్
- ఫారం–8 ఇస్తే కుటుంబ సభ్యులకు ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు
- మున్సిపల్ కమిషనర్ మంద మకరందు


రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడుతున్న కమిషనర్ మంద మకరందు

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ అర్బన్ పరిధిలో ఓటింగ్ శాతం పెంచేందుకు, దొంగ ఓట్లకు చెక్ పెట్టేందుకు ఓటరు ఐడితో ఆధార్ లింకేజీ చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మంద మకరందు సూచించారు. మంగళవారం స్థానిక మున్సిప ల్ కార్యాయలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుటుంబ సభ్యుల ఓట్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉంటే ఫారం–8 ఇస్తే ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి మారుస్తారని తెలిపారు. కొత్తగా ఓటు నమోదుకు ఫారం–6, ఓటు డబుల్ ఎంట్రీ ఉన్నా, మృతి చెందిన వారి పేర్లు తొలగించేందుకు ఫారం –7 ఇవ్వాలన్నారు. నగరంలోని ఓటర్లు జాబితాలో పేరు ఉందో లేదో సరి సూసుకోవాలన్నారు.

నగరంలో 281 పోలింగ్ కేంద్రాలు..

నిజామాబాద్ నగరంలో 281 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు వెల్లడించారు. అయితే వివిధ కారణాల వల్ల నార్త్ మండల పరిధిలో14, సౌత్ మండల పరిధిలో 4 కేంద్రాలను తొలగించామన్నారు. ఆయా ప్రాంతాల్లో త్వరలో మార్పులు చేస్తామన్నారు. 1500 ఓట్ల కంటే ఎక్కువ ఉంటే అదే ప్రాంతంలో మరో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. నగరంలో 15 ప్రాంతాల్లో 1350 కంటే ఎక్కువ ఓట్లు ఉన్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. ఈ విషయాలపై నగరంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో కమిషనర్ సమావేశం నిర్వహించి చర్చించారు.

మణిపూర్ ప్రభుత్వాన్ని రద్దు చేయాలి


నిరసన ప్రదర్శన చేస్తున్న వామపక్ష నేతలు

ఖలీల్‌వాడి: మణిపూర్ రాష్ట్రంలో జరిగిన హింసను దృష్టిలో ఉంచుకొని ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేయాలని సీపీఐ రాష్ట్ర నాయకులు కంచర భూమయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ నుండి బస్టాండ్, సీపీ క్యాంప్ ఆఫీస్, ఎల్ఐసీ చౌరస్తా మీదుగా ధర్నా చౌక్‌కు ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం నిర్వహించారు. మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలకు ప్రధాని మోదీ బాధ్యత వహించాలన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో ఆ అంశంపై చర్చించక పోవడం శోచనీయం అన్నారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు పి. సుధాకర్, వై.ఓమయ్య, రాజారెడ్డి, రఘురాం, రాజన్న, పెద్ది వెంకట్ రాములు, గోవర్ధన్, సుజాత, కే.రాములు, నరసయ్య, కృష్ణ, అనసూయ, అనిత, ముని, రైమత్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా స్పెషల్ ఆఫీసర్ల పరీక్ష

నిజామాబాద్ అర్బన్: కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ల పరీక్ష మంగళవారం ప్రశాంతంగా జరిగింది. నగరంలోని నాలెడ్జ్ పార్క్ పాఠశాలలో ఆన్‌లైన్ ద్వారా నిర్వహించిన పరీక్షలో మొదటి షిఫ్ట్‌లో ఒకరు, రెండో షిఫ్ట్‌లో ఆరుగురు గైర్హాజరయ్యారు. మధ్యా హ్నం నిర్వహించిన మొదటి షిఫ్ట్ లో ఐదుగురు, రెండు, మూడు షిఫ్ట్‌లో నిర్వహించిన పరీక్షకు తొమ్మిది మంది చొప్పున గైర్హాజరైనట్లు డీఈవో దుర్గాప్రసాద్ తెలిపారు.

క్లుప్తంగా

డీటీసీని కలిసిన ఆర్టీసీ ఆర్ఎం



ఖలీల్‌వాడి: నాగారంలోని డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ వెంకటరమణను నిజామాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జానీరెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. సోమవారం ఆర్ఎంగా జానీరెడ్డి బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే.

పదోన్నతులు కల్పించాలి

ధర్పల్లి: పదోన్నతులతో పాటు బదిలీలు చేపట్టాలని తపస్ మండల అధ్యక్షుడు వెంకటరామ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ గంగాసాగర్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామానుజాచారి, సత్యం, సాయిలు, విజయ, సరిత, గీత తదితరులు పాల్గొన్నారు.

క్లీనర్‌గా వచ్చి కారు చోరీ

ఖలీల్ వాడి : నగరంలోని ఆరవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అక్బర్ బాగ్ లో లారీ క్లీనర్‌గా వారం క్రితం వచ్చిన వ్యక్తి కారుతో పాటు ల్యాప్‌టాప్, ఎల్ఈడీ టీవీని ఎత్తుకెళ్లినట్లు ఎస్సై రవీందర్ తెలిపారు. వారం క్రితం ట్రాన్స్‌పోర్ట్ ఆఫీస్‌లో క్లీనర్‌గా ఓ వ్యక్తి చేరాడని, ఈ వారంరోజులు అదే ఆఫీస్‌లో రాత్రి పడుకునేవాడన్నారు. మంగళవారం ట్రాన్స్‌ఫోర్ట్ ఆఫీస్ తాళాలు పగలగొట్టి సామానుతో పాటు కారు లో పరారయ్యారు. ట్రాన్స్ పోర్ట్ యాజమాని మహమ్మద్ సద్దాం హుస్సేన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పో లీసులతో విచారణ జరపగా కారుతో నిందితు డు నిర్మల్ టోల్‌ప్లాజా దాటినట్లు గుర్తించినట్లు చెప్పారు. గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

పోలింగ్ కేంద్రాల మార్పునకు అవకాశం

డిచ్‌పల్లి: రానున్న సర్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల కమిషన్ సూచనల మేరకు దూరప్రాంతాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను సమీపంలో ఉన్న పోలింగ్ కేంద్రాల్లోకి మార్పు చేసేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆర్డీవో రాజేంద్రకుమార్ వెల్లడించారు. మంగళవారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ స్థాయి రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో పేర్లు తప్పులుంటే సరిదిద్దుకోవాలని సూచించారు. నాకాతండా, వెస్లీతండా, మాక్లూర్ తండాల్లో కొత్తగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని రాజకీయ పార్టీల నాయకులు ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు.

సైబర్‌మోసాలపై అవగాహన



ఖలీల్‌వాడి: నగరంలోని ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మాణిక్‌భవన్ (శ్రీ నూతన వైశ్య ఉన్నత పాఠశాల)లో విద్యార్థులకు సైబర్ క్రైమ్, ఫోక్సో చట్టాల గురించి ఎస్సై అశోక్ అవగాహన కల్పించారు. స్మార్ట్‌ఫోన్‌లో వచ్చిన మెసేజ్‌లు పంపి మోసాలకు పాల్పడుతున్నారన్నారు. మాయమాటలను చెప్పే వారిని విద్యార్థినులు నమ్మవద్దని సూచించారు.

ఈవీఎంల పనితీరును వివరించాలి



నిజామాబాద్‌నాగారం: ఈవీఎంల పనితీరుపై ప్రజల్లో అవగాహన కల్పించాలని నగర మేయర్ దండు నీతూకిరణ్ సిబ్బందికి సూచించారు. ఓటు నమోదుపై అవగాహన కల్పించేందుకు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటు నమోదు కేంద్రాన్ని ఆమె మంగళవారం పరిశీలించారు.

ఇంటింటికీ టీడీపీ



ఖలీల్‌వాడి: నిజామాబాద్‌లో మంగళవారం నిజామాబాద్ టీడీపీ ఇన్‌చార్జి వినోద్ కుమార్, ఫిరోజ్ ఆధ్వర్యంలో సారంగాపూర్ ఏరియాలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. రూ. 2లకే కిలో బియ్యం అమలు చేసిన పార్టీ తెలుగు దేశం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కల్లేడ గంగాధర్, మైనారిటీ అధ్యక్షుడు అహ్మద్, శంకర్ ముదిరాజ్, అర్సపల్లి అశోక్, నవటే నర్సయ్య, ఖలీమ్, ఇమ్రాన్ చహుష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైగా బాధ్యతల స్వీకరణ

ఖలీల్‌వాడి: నగరంలోని ఐదోటౌన్ ఎస్సైగా అప్పారావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు సిబ్బంది స్వాగతం పలికారు.

జనాభా ప్రాతిపదికన అసెంబ్లీ టికెట్లు ఇవ్వాలి


మాట్లాడుతున్న ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు శివకుమార్

నిజామాబాద్‌నాగారం: రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన రాజకీయ పార్టీలు అసెంబ్లీ టిక్కెట్లు కేటాయించాలి తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు మెతుకు శివకుమార్ ముదిరాజ్ డిమాండ్‌చేశారు. మంగళవారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 50 లక్షల జనాభా ఉన్న ముదిరాజ్‌లు అతిపెద్ద కులంగా ఉన్నట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో తమ కులానికి చెందిన వారు ఉప ముఖ్యమంత్రి, మంత్రులుగా ఉన్నా ప్రస్తుతం రాష్ట్రంలో ఒక్క ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాత్రమే ఉన్నారన్నారు. ముదిరాజ్‌లకు ఎక్కువ టిక్కెట్లు ఇచ్చిన పార్టీకే మద్దతు ఉంటుందని వెల్లడించారు. నాయకులు సతీష్, అబ్బులు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతులు కల్పించినందుకు కృతజ్ఞతలు


మంత్రి ప్రశాంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులు

సుభాష్‌నగర్: రాష్ట్రంలోని 81 మంది తహసీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతులు కల్పించడం, వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయడంలో సహకారం అందించినందుకు జిల్లా ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా నుంచి నలుగురు తహసీల్దార్లు పదోన్నతుల జాబితాలో ఉన్నారు. అదేవిధంగా రెవెన్యూశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమన్‌రెడ్డి, కార్యదర్శి ప్రశాంత్‌కుమార్, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షుడు భూపతిప్రభు పాల్గొన్నారు.

ఘనంగా శీత్లా పండుగ

జక్రాన్‌పల్లి: మండలంలోని చాంద్‌మియాబాగ్, వివేక్‌నగర్ తండాలలో మంగళవారం శీత్లా పండుగను ఘనంగా నిర్వహించారు. గిరిజనులు తమ ఆరాధ్యదైవానికి నైవేద్యాలు సమర్పించారు. సర్పంచ్‌లు బాదవత్ కిషన్‌నాయక్, బూలిబాయి, ఉపసర్పంచ్ వెంకటేష్, బానవత్ విఠల్, కారోబర్ శంకర్‌నాయక్, మాజీ వైస్ ఎంపీపీ జితేందర్‌నాయక్ పాల్గొన్నారు.



వర్షంలో తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి


రెయిన్‌కోట్లను పంపిణీ చేస్తున్న సర్పంచ్

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని న్యాల్‌కల్ గ్రామపంచాయతీ కార్మికులకు సర్పంచి గంగాప్రసాద్, ఉపసర్పంచి సతీష్ రావు మంగళవారం రెయిన్‌కోట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సర్పంచి గంగాప్రసాద్ మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో కార్మికులు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. వర్షాలకు తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రెయిన్ కోర్టులు అందజేయడంపై కార్మికులు సర్పంచి, గ్రామపంచాయతీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లేష్, సిబ్బంది పాల్గొన్నారు.

డిమాండ్లు పరిష్కరించాలి


డిచ్‌పల్లిలో ఆందోళన చేస్తున్న కార్మికులు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఎం వెంకన్న డిమాండ్ చేశారు. మంగళవారం నాటికి కార్మికులు చేస్తున్న సమ్మె 20వ రోజుకు చేరింది. ఉద్యోగాలను రెగ్యులర్ చేయడంతో పాటు ప్రమాదబీమా రూ.10 లక్షలు వర్తింపజేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాపంథా నాయకులు చంద్రపు సాయాగౌడ్, దండు గంగమల్లు తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: పంచాయతీ కార్మికులు ర్యాలీగా వెళ్లి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అంబేడ్కర్ విగ్రహానికి అందజేశారు. ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు భూమయ్య మాట్లాడుతూ. ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

పద్మశాలి రాజకీయ గర్జనకు తరలిరావాలి


మాట్లాడుతున్న హన్మాండ్లు

నిజామాబాద్‌నాగారం: రాజ్యాధికార సాధన కోసం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 13న కోరుట్లలో పద్మశాలి రాజకీయ యుద్ధభేరి సభ నిర్వహిస్తున్నట్లు నిజామాబాద్ జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి పుల్గం హన్మాండ్లు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పద్మశాలి సంఘ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా సభ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రాజ్యాధికార సాధన కోసం పద్మశాలీలు సంఘటితంగా ముందుకు సాగాలన్నారు. సమావేశంలో నగర పద్మశాలీ సంఘం అధ్యక్షులు గుజ్జేటి వెంకట్ నర్సయ్య,కోశాధికారి కైరంకొండ విఠల్, సహాయ కార్యదర్శి బింగి మోహన్, జాతీయ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కోశాధికారి సిలివేరి గణేష్,జిల్లా అధ్యక్షుడు బెజుగం నర్సింలు, పద్మశాలి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతల గంగాదాస్, ప్రతినిధులు కొండ గంగాచరణ్, రాజేందర్, దాసు తదితరులు పాల్గొన్నారు

జక్రాన్‌పల్లి: పద్మశాలి రాజకీయ గర్జనకు సంబంధించిన వాల్ పోస్టర్లను జక్రాన్‌పల్లిలో ఆ సంఘం రాష్ట్ర కో కన్వీనర్ సాంబార్ ప్రభాకర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్గం హన్మండ్లు, ఉపాధ్యక్షుడు బిజ్జు దత్తాద్రి, రూరల్ మాజీ అధ్యక్షుడు లోలం జగదీశ్వర్, ఆర్మూర్ అధ్యక్షుడు అంబళ్ల శ్రీనివాస్, గుజ్జె టి వెంకట్రామ్, చేనేత ఐక్య వేదిక కోశాధికారి గణేష్ పాల్గొన్నారు.

వర్షానికి తెగిన రోడ్లు

- రాకపోకలకు తీవ్ర అంతరాయం
- లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన నగర కమిషనర్ మంద మకరందు


సిరికొండలో ఇళ్ల చుట్టూ చేరిన వర్షపు నీరు


తెగిన కోరట్ పల్లి తండా రోడ్డు


ముంపు ప్రాంతాల్లో కమిషనర్ మంద మకరందు


కుంగిన పడకల్ చెరువు కట్ట


తొర్లికొండ చెరువులో చిక్కిన చేపలు

సిరికొండ/డిచ్‌పల్లి /నిజామాబాద్ నాగారం: వర్షానికి పలు చోట్ల రోడ్లు తెగిపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సిరికొండ మండలం కప్పలవాగు గడ్కోల్ వద్ద వంతెన పైనుంచి ప్రవహిస్తోంది. బొడ్డుమామిడి చెరువు నిండి అలుగు పారుతుంది. సరికొండలో పలు కాలనీలు నీట మునిగాయి. డిచ్‌పల్లి మండలం కోరట్ పల్లి, కోరట్ పల్లి తండా రోడ్డుకు గండి పడింది. రెండు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. సుద్దులం, బర్దిపూర్, ఆరేపల్లి, యానంపల్లి, మిట్టాపల్లి, రాంపూర్, మెంట్రాజ్ పల్లి, ఖిల్లా డిచ్ పల్లి చెరువుల్లోకి భారీగా వర్షపు నీరు వచ్చి చేరింది. మిట్టపల్లి, రాంపూర్, బర్దిపూర్ గ్రామాల్లో నీటమునిగిన వరి పంటలను ఏవో రాంబాబు పరిశీలించారు. వర్షాలకు రాంపూర్, సుద్దులం గ్రామల్లో మూడు చొప్పున ఇళ్లు కూలినట్లు తహసీల్దార్ శ్రీనివాస్ రావు తెలిపారు. నిజామాబాద్ నగర పరిధిలో నీట మునిగిన ప్రాంతాల్లో నగర కమిషనర్ మంద మకరందు పర్యటించారు. మానిక్‌బండార్ ప్రాంతంలో రోడ్డుపై పారుతున్న వర్షపు నీటిని పరిశీలించారు.

హరితహారంలో భాగస్వాములు కావాలి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీడీవో లింగం నాయక్ సూచించారు. మంగళవారం మోపాల్‌లో సమాఖ్య సభ్యులు, మహిళలకు ఆయన మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులు పక్కాగా నిర్వహించాలి

నిజామాబాద్ సిటీ: స్వచ్ఛసురక్ష గ్రామీణ అవార్డు కోసం అన్ని రికార్డులు పక్కాగా నమోదు చేయాలని మంగళవారం రూరల్ మండలం ఎంపీడీవో మల్లేష్ కిందిస్థాయి సిబ్బందిను ఆదేశించారు.

సేవలకు దక్కిన గౌరవం


అవార్డు అందుకుంటున్న రంజిత్‌సింగ్ ఠాకూర్

నిజామాబాద్ సిటీ: రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ నిజామాబాద్ మాజీ అధ్యక్షుడు రంజిత్‌సింగ్ ఠాకూర్‌కు అవుట్‌స్టాడింగ్ బెస్ట్ రొటేరియన్ 3150 జిల్లా అవార్డు వచ్చింది. గుంటూరులో సోమవారం జరిగిన కార్యక్రమంలో 4,600 మంది సభ్యులలో 25 మందిని అవార్డుకు ఎంపిక చేయగా నిజామాబాద్ నుంచి రంజిత్‌సింగ్‌కు అవార్డు వరించింది. అవార్డు అందుకున్న రంజిత్ మాట్లాడుతూ ఎన్నో విశిష్ట సేవలకు గాను అవార్డు రావటం సంతోషంగా ఉందన్నారు.

పుస్తకాలను అందుబాటులో ఉంచాలి

తెయూ(డిచ్‌పల్లి): తెయూ లైబ్రరీలో అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచాలని పీడీఎస్‌యూ యూనివర్సిటీ కార్యదర్శి జయంతి ,ఉపాధ్యక్షుడు శివసాయి డిమాండ్ చేశారు.

పేకాట స్థావరంపై దాడి

ఖలీల్‌వాడి: ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్‌లో ఉన్న ఓ హోటల్‌లో నిర్వహిస్తున్న పేకాట కేంద్రంపై టాస్క్‌ఫోర్సు సీఐ వెంకటేశం ఆధ్వర్యంలో పోలీసులు దాడులు చేశారు. దాడుల్లో పేకాడుతున్న ప్రవీన్‌రెడ్డి, సాయిరెడ్డి, శివ, ఎస్.కె.పాషా, నాగరాజు, శ్రీనివాస్, అజయ్‌లను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.30,570, ఐదు సెల్‌ఫోన్లు, మూడు కార్లు స్వాధీనం చేసుకున్నారు.

పాత పింఛన్ కావాలి

నిజామాబాద్‌అర్బన్: పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని టీఎస్‌పీపీ ఎస్ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు ఇత ప్రజ్ఞ అన్నారు. మంగళవారం నగరంలోకి పాత పెన్షన్ సాధన సంకల్ప రథ యాత్ర వచ్చిన సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో జార్ఖండ్, రాజస్థాన్ , చతీష్‌గడ్, పంజాబ్ రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానం అమలు చేస్తున్నారని గుర్తు చేశారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,950	వెండి (కిలో)	77,300
22 క్యారెట్స్	56,193	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	700

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	110	130	గాజరుగడ్డ	40	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	70	100
బీరకాయ	60	80	దోసకాయ	20	40
దొండకాయ	10	20	ఆలుగడ్డ	17	30
జిర్నికాయ	70	100	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	50	70
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	30	50	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	30	50
పుదీనా	40	60	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	60	80			

- ఇందూరు

వాహనాల తనిఖీ

మోపాల్(నిజామాబాద్‌రూరల్): ఏఎస్సై దయాళ్ సింగ్ ఆధ్వర్యంలో మంగళవారం వాహనాలను తనిఖీ చేసి 23 మంది వాహనదారులకు రూ.2,300 జరిమానా విధించారు. ఆయన వెంట హెడ్‌కానిస్టేబుల్ గంగాధర్, కానిస్టేబుల్ మల్లేష్ ఉన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఓపెన్‌హైమర్ (ఇంగ్లీష్) -10.10, 7.00, 10.30; సామజవరగమన(తెలుగు)- 1.30, 4.30
స్క్రీన్-2	బేబి-2023(తెలుగు)-10.00, 4.40; ఓపెన్‌హైమర్ (ఇంగ్లీష్) - 1.10; హిడింబ(తెలుగు)-7.40; సామజవరగమన(తెలుగు)-10.30
స్క్రీన్-3	బేబి-2023(తెలుగు) - 1.00, 7.30, 10.40; ఓపెన్‌హైమర్ (ఇంగ్లీష్) - 4.00

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	బార్బీ (ఇంగ్లీష్) - 10.35; హెర్‌చాప్టర్-1 (తెలుగు)-1.15; బేబి(తెలుగు)- 3.40,7.10, 10.40
స్క్రీన్-2	ఓపెన్ హైమర్ (ఇంగ్లీష్) -10.30, 2.30, 6.30, 10.30
స్క్రీన్-3	బేబి(తెలుగు)-10.40; బార్బీ(ఇంగ్లీష్)-2.10,7.40; అన్నపూర్ణ ఫొటో స్టూడియో - 4.50; మిషన్ ఇంపాజిబుల్(ఇంగ్లీష్)-10.20
స్క్రీన్-4	హత్య(తెలుగు)-10.50 7.30; సామజవరగమన(తెలుగు)-1.35; హిడింబ(తెలుగు)-4.35,10.15
దేవి	మహావీరుడు (తెలుగు)
నటరాజ్	హత్య (తెలుగు)
లలితామహల్	సామజవరగమన(తెలుగు)
విజయ్	బేబి

అలరించిన కథల పోటీలు



నిజామాబాద్ సిటీ: తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ. ధర్మప్రచార పరిషత్ నిజామాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని రామకృష్ణ విద్యానికేతన్ గీతాభవన్‌లో విద్యార్థులకు 'కథ చెబుతారా.. ఊ.. కొడతాం' అనే శీర్షికతో కథల పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకులు సీతారామచంద్ర మూర్తి తెలిపారు. సీనియర్ విభాగంలో ప్రథమ బహుమతి లాస్య, రెండవ బహుమతి ఐశ్వర్య, మూడవ బహుమతి శ్రీవేణి, జూనియర్ విభాగంలో ప్రథమ బహుమతి చందన, రెండవ బహుమతి కావ్యశ్రీ, మూడవ బహుమతి నితీశ్ రాజ్ గెలుచుకున్నారు.

పంట నమోదు వేగవంతం చేయాలి

ఇందల్వాయి: పంట నమోదు వివరాలు వేగవంతం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆయన సాగు వివరాల నమోదు ప్రక్రియ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏవో ప్రవీణ్ కుమార్, చైర్మన్ గోవర్దన్ రెడ్డి, సీఈవో రతన్, ఏఈవోలు శ్రీహరి, ప్రకాష్‌గౌడ్,సతీష్ ఉన్నారు.

- **సేవ కార్యక్రమాల బ్రోచర్ ఆవిష్కరణ**

నిజామాబాద్‌నాగారం: ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ 12 ఏళ్లుగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు తదిత రులు ఆవిష్కరించారు.

మీలోని ప్రతిభకు చక్కటి అవకాశం
హైదరాబాద్ పట్టణంలో సేల్స్ ప్రమోటర్లుగా పనిచేయుటకు యువతీ, యువకులు కావలెను.
అర్హతలు : 10th Pass
వయస్సు : 19 నుండి 30 సం॥లోపు వారై ఉండాలి
జీత భత్యాలు : రూ॥ 11,500/- జీతం + కాపీకి 200 ఇన్సెంటివ్ ఇవ్వబడును. హాస్టల్‌లో ఉండుటకు 5000/- ఇవ్వబడును.
మార్కెటింగ్ రంగంపై ఆసక్తి ఉన్నవారు బయోడేటా, 4 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, సర్టిఫికెట్లు & ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించండి.
ఇంటర్వ్యూ తేది:27-07-2023 గురువారం ఉ॥ 11 గం॥ల నుండి మ॥ 2 గం॥ల వరకు
ఇంటర్వ్యూ జరుగు ప్రదేశము : సాక్షి ... సర్వే నెం. 158/ఎ, గ్రా॥ నడిపల్లి, మం॥ డిచ్‌పల్లి, జిల్లా॥ నిజామాబాద్. సెల్: 90104 18884
SAKSHI www.sakshi.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
యం.మధుసూధన్ (ACO) : 9951027699
రాంనాథ్ (నిజామాబాద్ అర్బన్ & రూరల్) : 7997958181
ఎ.శివ (ఆర్మూర్) : 9848956776
పి.కళ్యాణ్ (బోధన్) : 83281 91021
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899